# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

గురువారం 9 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 9, 2023 | SANGAREDDY | పేజీలు PAGES : 12


- 55 ఏండ్లు చాన్స్ ఇస్తే ఏం చేశారు..
- కాంగ్రెస్ వస్తే కరెంట్, సంక్షేమ పథకాలన్నీ ఖతం
- ఆరు గ్యారెంటీలు లేవు...
  ఆరు గజాల జాగరాదు
- సంగారెడ్డిలో 40వేల ప్లాట్లు ఇచ్చారా..
  పింఛన్లు పంపిణీ చేశారా?
- తాను గెలిచిన బీఆర్ఎస్‌లోకి వస్తానని
  మాయమాటలు చెబుతున్న జగ్గారెడ్డి
- సంగారెడ్డికి మెడికల్ కళాశాల ఇచ్చింది కేసీఆర్

-బహిరంగ సభలో..

- మంచి మనిషి, పిలిస్తే సాయం
  చేసే వ్యక్తి చింతా ప్రభాకర్‌ను
  భారీ మెజార్టీతో గెలిపించాలి
- పని చేసే ప్రభుత్వాన్ని
  దీవించాలి
- సంగారెడ్డి బహిరంగ సభలో
  మంత్రి కేటీఆర్
- 8వేల మందితో
  భారీ బైక్ ర్యాలీ, రోడ్‌షో



సంగారెడ్డి గంజ్ మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన అభ్యర్థి చింతా ప్రభాకర్

## ఒక్క చాన్స్ ఇవ్వాలని మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారు..

**కాంగ్రెస్‌వన్నీ మోసాలేనని,** ఒక్క చాన్స్ ఇవ్వాలని మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని, 55ఏండ్లు చాన్స్ ఇస్తే ఏం చేశారని మంత్రి కేటీఆర్ తీవ్రంగా దుయ్యబట్టారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలోని గంజి మైదానంలో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు భారీ బైక్ ర్యాలీతో మంత్రి కేటీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. సభలో మంత్రి మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలు, ఆరుగజాల జాగ ఇవ్వకుండా ప్రజలను వంచించి మోసం చేసే కుట్ర చేస్తున్నదని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. సంగారెడ్డి ప్రజలకు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్, ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలతో బంధుత్వాలు ఉన్నాయని, కరెంటు కష్టాలను తెలుసుకునేందుకు అక్కడి ప్రజలను కదిలిస్తే కన్నెర్ర చేస్తున్నారని గుర్తు చేశారు. గెలిస్తే బీఆర్ఎస్‌లోకి వస్తానని మాయమాటలు చెబుతున్న జగ్గారెడ్డి, సంగారెడ్డిలో 40వేల ప్లాట్లు ఇచ్చారా.. పింఛన్లు పంపిణీ చేశారా ప్రజలే తెలుసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా గెలవకపోయినా ప్రజల్లో ఉంటూ సంగారెడ్డి అభివృద్ధికి కృషి చేసిన చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.

- సంగారెడ్డి/సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 8

# కాంగ్రెస్‌వన్నీ మోసాలే..



సంగారెడ్డిలో మంత్రి కేటీఆర్ రోడ్ షో





నారాయణఖేడ్‌లో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## సమగ్రాభివృద్ధే ధ్యేయం

ప్రజల ఆశీర్వాదంతో ఐదేండ్లు సేవకులుగా పనిచేస్తాం

నియోజకవర్గాలను మరింత అభివృద్ధి చేస్తాం

- సీఎం కేసీఆర్ ఆశీస్సులతో
  విజయం సాధిస్తాం
- అందోల్, నారాయణఖేడ్ బీఆర్ఎస్
  అభ్యర్థులు క్రాంతికిరణ్, భూపాల్‌రెడ్డి
- రిటర్నింగ్ అధికారికి
  రెండ్లు సెట్ల నామినేషన్లు దాఖలు
- హాజరైన రెండు నియోజకవర్గాల
  ప్రజాప్రతినిధులు, నాయకులు

-బహిరంగ సభలో..





అందోల్‌లో నామినేషన్ వేస్తున్న అభ్యర్థి క్రాంతికిరణ్, చిత్రంలో స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ మఠం భిక్షపతి, జైపాల్‌రెడ్డి

## పటాన్‌చెరులో బీఆర్ఎస్‌దే విజయం

- బూత్‌ల వారీగా నాయకులు పనిచేయాలి
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- పటాన్‌చెరులో నియోజకవర్గ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం
- హాజరైన కాసాని, భూపాల్‌రెడ్డి, సత్యనారాయణ, సఫాన్‌దేవ్, శంకర్‌యాదవ్


8




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాసాని జ్ఞానేశ్వర్, భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ